# పొందిక విధానం

సువార్త పొందిక అనేది మత్తయి, మార్కు, లూకా, యోహానుల సందేశాన్ని చరిత్ర కాలక్రమ విధానంలో నిలుపుతుంది. "పొందికను" జాన్ కార్టర్ యిలా నిర్వచించాడు: "మన విషయ పరిజ్ఞానం, పరిశీలనా తీర్మానాల ప్రకారం సువార్త రచనలను క్రమబద్ధంగా అమర్చి, (యేసు) జీవితంలో జరిగిన సంభవాలను సమాంతరమైన వివరాలతో కలిపి పఠించే పనిని పొందిక చేయడం అంటారు."[1] "పొందిక" అనే పదం తెలిపినట్టే, నాల్గు రచనలను పొందిక చేయు ప్రయాస యిది.

ఇది అంత సులభమైన పని కాదు. "క్రీస్తు జీవితం" అనే కాలేజీ కోర్సు జె. డబ్ల్యు. రాబర్ట్స్‌చే ఉపదేశింపబడినప్పుడు 50ల్లో నేను దీన్ని నేర్చుకున్నాను. ప్రతి విద్యార్థికి క్రొత్త నిబంధనలోని తొలి నాలుగు పుస్తకాలును, యేసు జీవితము అనే సంక్షిప్త వర్ణన యివ్వబడింది. మాకు యిచ్చిన పని ఏమంటే, మా వద్దనున్న సువార్త రచనలను కత్తిరించి, దేనికి సంబంధించిన సమాచారం దానికి ప్రక్కనే పేపర్ షీట్స్‌మీద అంటించాలి. లేఖన భాగాల్లోని చిన్న చిన్న ముక్కలు తుంచి వాటిని భద్రంగా పెట్టడం ఎంత పనియో!

పొందిక కష్టమవ్వడానికి ప్రాథమిక కారణమేమంటే – యేసు జీవిత చరిత్రను చారిత్రక కాలక్రమంలో రాయడం దైవ ప్రేరితులైన లేఖకుల ఉద్దేశం కాదు. ఆయన దేవుని కుమారుడని, మన రక్షణకు ఆయన ఏకైక నిరీక్షణయై ఉన్నాడని పాఠకులు అంగీకరించేలా ఆయన జీవిత సమాచారాన్ని క్రమంగా పేర్చడం వారి ఆశయం.[2]

క్రీస్తు జీవితంలో పలు భాగాలున్నాయన్నది విదితమే: ఆయన జననము, ఆరంభ దినాలు, ఆయన పరిచర్య, ఆయన మరణానికి సంబంధించి యెరూషలేములో చివరి వారం, ఆయన పునరుత్థానము, ఆరోహణం అందులోని సహజ భాగాలు. ఏది యెలాగున్నా, ఈ విభాగాలలో సంఘటనల క్రమాన్ని మనం ఎరగడం కష్టమే. ప్రత్యేకించి, "ఆయన పరిచర్య" అనే పెద్ద భాగంలో, ఇది సత్యమై ఉంది.

పొందికకు ఎదురయ్యే మరో సవాలు ఏమంటే – ఒక రచనలో దాఖలు చేయబడిన సంభవం అదే రెండవ రచనలో దాఖలు చేయబడిందో, లేక మరొక సమయంలో, స్థలంలో జరిగిన ఆలాటి సంభవమే దాఖలు చేయబడిందో మనం ఎన్నటికీ నిశ్చయముగా చెప్పలేం.[3]

పొందికను నిర్మించడంలో ఉన్న కష్టాలను బట్టి, అలాటిదానికి ప్రయత్నమే చేయకూడదని కొందరు తలంచారు. అనేకమంది పండితులు ఆలాటి తీర్మానాన్ని అంగీకరించరు. ఎందుకంటే, సువార్త రచనల పొందికకు కనీసం రెండు కారణాలను బట్టి విలువ ఉంది. మొదటిది, ఒక సువార్త రచనలోని వర్ణన మరొక రికార్డులోని వర్ణనపై, వివరాలతో కలిసి మరొకదానిపై "ప్రకాశిస్తుంటుంది." రెండవది, నాల్గు రికార్డులనుండి కలిగే క్రీస్తును గూర్చిన దృక్పథం మరి యింకా ఏ విధానంగుండా

కూడా మనం పొందలేం. ఎఫ్. లాగార్డ్ స్మిత్ యిలా అన్నాడు: "నాలుగు రచనలను కలిపి చూచినందువలన కలిగే అవలోకనం ఒక్క రచననుండి వచ్చే దానికంటే ఎక్కువ తూగుతుంది – నూతన సందర్భంలోని భావనవలనను, ప్రతి సంఘటన యొక్క ప్రాముఖ్యతను ఆ సందర్భంలో చూడడంవలనను అధికమైన అభినందన కలుగుతుంది."[4] ఎ. టి. రాబర్ట్ సన్ యిలా వ్రాశాడు,

> యేసు జీవితం యొక్క తీక్షణమైన పరిశీలనకు పొందిక … అవసరమైన పుస్తకమై యుంటుంది. … యేసుక్రీస్తు జీవితానికి సంబంధించిన ముందుకు సాగే సమాంతరమైన రికార్డ్సునుండి వచ్చే కాంతి మెరుపుల ప్రవాహం ఎదుట పొందికను ఎన్నడు చూడనివాడు ఆశ్చర్యపోతాడు.[5]

డేవిడ్ రోపర్, అసోసియేట్ ఎడిటర్
ట్రూత్ ఫర్ టుడే

సూచనలు

[1]John Franklin Carter, *A Layman's Harmony of the Gospels* (Nashville: Broadman Press, 1961), vii. [2]"నాలుగు సువార్త రచనలు" అనే తరువాత పేజీలో ఆరంభమయ్యే పాఠంలో ఈ సత్యం ఎక్కువ వివరంగా చర్చించబడింది. [3]ఈ సవాలుకు సంబంధించి, రికార్డ్సు ఒకే విధమైన వివరాలను కలిగి ఉండవు. ఈ సమస్య తరువాత పాఠంలో చర్చింపబడింది. [4]F. LaGard Smith, *The Narrated Bible in Chronological Order* (Eugene, Oreg.: Harvest House Publishers, 1984), 1351. [5]A. T. Robertson, *A Harmony of the Gospels for Students of the Life of Christ* (New York: Harper & Row, 1950), viii.